


## బాధితులకు చిత్తశుద్ధితో న్యాయం చేయాలి

పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరిగే విధంగా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. గురువారం ఆయన అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

26-9-2025

భద్రాద్రి కొత్తగూడెం

# రికార్డు బతుకమ్మ

## పెరికసింగారంలో 55అడుగుల భారీ బతుకమ్మ

- బతుకమ్మను తయారుచేసిన మాజీ ఎంపీపీ దంపతులు
- 50 ఏళ్లుగా ఒక్కొక్క అడుగు పెంచుతున్న భక్తులు
- రాష్ట్రంలోనే అతిపెద్దదిగా రికార్డు
- ఆరు క్వింటాల పూలతో బతకమ్మ తయారి
- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మహిళలతో కలిసి ఉత్సాహంగా కోలాటం




తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి నిదర్శనమైన బతకమ్మ వేడుకలు కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో గురువారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతిఏటా ఆనవాయితీ ప్రకారం బతుకమ్మ వేడుకలు నిర్వహించే ఈ గ్రామంలో గురువారం కూడా అట్ల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ జూకురి గోపాలరావు- విజయలక్ష్మి దంపతులు 55 అడుగుల బతుకమ్మను తయారు చేసి వేడుకలకు సిద్ధం చేశారు. గ్రామంలోని మహిళలు పదుల సంఖ్యలో బతుకమ్మలు తయారు చేసుకుని గ్రామ సెంటర్లో సిద్ధంగా ఉంచారు. మహిళలు తీరోక పూలతో అందగాపేర్చిన బతుకమ్మలను సెంటర్లో ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా కోలాటం, చప్పట్లతో నృత్యాలు చేశారు. కూసుమంచి, మహా:




## రూ. 525.36 కోట్లతో మున్నేరుకు రిటైనింగ్ నిర్మాణం

ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంకై రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది.




## భట్టి అభివృద్ధికి చిహ్నం చిలుకూరు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాల్లో పేదలకు అందని దాక్షగా ఉన్న సొంతింటి కల నెరవేచాలని సంకల్పంతో, ఎన్నికల హామీలో భాగంగా చేసిన వాగ్దానం మేరకు సర్వే నిర్వహించడం జరిగింది.

## ఎర్రజెండాతోనే సమస్యల పరిష్కారం




ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించి పోరాటాల ద్వారా పాలకుల మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటాలు నిర్వహించేదే ఎర్రజెండా అని, ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ హెచ్చరించారు.

## శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని ప్రతి పౌరుడు నిరంతరం ఆచరించాల్సిన బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. పరిశుభ్రతా కార్యక్రమాలు సమాజంలో నిత్యకృత్యం గా కొనసాగితేనే ఆరోగ్యవంతమైన శుభ్రమైన పచ్చదనంతో కూడిన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పౌరులకు పిలుపు నిచ్చారు.




## ఉపాధి హామీ పనిముట్ల పంపిణీ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు, అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పంపిణీ చేశారు. రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు రూ. 2.46 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.

FOLLOW: @ANNTELUGU
26-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఎర్రజెండా ద్వారానే సమస్యల పరిష్కారం

## ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటాలు ఉధృతం

## సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...







**కూసుమంచి, మహా:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించి పోరాటాల ద్వారా పాలకుల మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటాలు నిర్వహించేదే ఎర్రజెండా అని, ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ హెచ్చరించారు. గురువారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. ముందుగా మల్లేపల్లి గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు చీర్ల ముత్తయ్య పార్టీ జెండాను ఊపి పాదయాత్ర ప్రారంభించారు. గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర 9 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాముకి వినతిపత్రం అందజేశారు. చీర్ల రాధాకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో,. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. మల్లేపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ విషయంలో రాజకీయాలు చేస్తున్నారని, గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ అర్హత లిస్టు 16 మందికి స్వయాన కలెక్టర్ ఆర్డర్లు ఇచ్చినా కూడా గ్రామంలో రాజకీయాలు చేసి వారికి నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడంలో అధికారులువిఫలమయ్యారని, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హత కలిగిన వారికి ఇవ్వాలని, అలాకాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జెండా కడితేనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రచారం చేస్తున్నారని ,ఈ పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. రైతులకు యూరియాను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే రైతులకు సరిపడ యూరియా ను అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెల సన్మతరావు, బిక్కసాని గంగాధర్, యడవల్లి రమణారెడ్డి, కర్ణబాబు, మాజీ సర్పంచ్ భానోత్ భారతి, కెపిఎస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మధు, సిపిఎం మండల కమిటీ సభ్యులు గోపి వెకన్న, జవ్వాజి శీను, చిట్టూరి వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంగళరావు, ఎస్ కే బాబు, సిపిఎం మల్లెపల్లి గ్రామ శాఖ సభ్యులు మాదాల చిన్న వెంకటేశ్వర్లు కాస్తాల వీరబాబు పొట్ట పెంజర ప్రసాద్, కోటమ్మ, ప్రతాప్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కూసుమంచి రామాలయానికి పొంగులేటి రూ.5 లక్షల విరాళం



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రూ. 5 లక్షల విరాళం అందజేశారు. గురువారం ఉదయం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులకు ఆయన విరాళం అందజేశారు. కమిటీ సభ్యులు ఈ విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామచంద్రుల దీవెనలు ఎల్లప్పుడూ మంత్రి శ్రీనివాస రెడ్డి పై ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న మోహన్ మాజీ ఎంపీటీసీ ఉపేందర్ ఉస్మాన్ శివాలయం చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, రామాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామస్థులు భారీ వీరభద్రం, దామోదర్ రెడ్డి, మల్లిఖార్జున రావు, భూపాల్ రెడ్డి, వీరెల్లి వెంకన్న పాల్గొన్నారు.





## సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి

**జూలూరుపాడు, సెప్టెంబర్ 25, (మహా):** పట్టణ, పల్లె ప్రాంతం అనే తేడా లేకుండా విపరీతంగా సెల్ ఫోన్ మనీ ట్రాన్జక్షన్ పెరిగిన నేపథ్యంలో అదే స్థాయిలో ప్రజలు సైబర్ మోసగాళ్ల బారిన పడి ఖాతాలు ఖాళీ చేసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, అవగాహన కల్పిస్తున్న, కొత్త ఎత్తులతో ప్రజలను మధ్యపెట్టి డబ్బులు లూటీ చేస్తున్న సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే జూలూరుపాడు ఎస్సై బి రవి ఆదేశానుసారం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో మండల పరిధి నర్సాపురం లో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ సెల్ ఫోన్ వాడకం పెరగడంతో పాటు, సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. సెల్ ఫోను చాలా జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. ఫోను కు వచ్చే అనవసరమైన మెసేజ్ లు కానీ, వెబ్ లింకులు కానీ, గుర్తుతెలియని ఫోన్ కాల్స్ ను కానీ ఓపెన్ చెయ్యకూడదని తెలిపారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఖాతా వివరాలు గానీ, వ్యక్తిగత వివరాలు కానీ, ఓటీపీలు కానీ అడిగినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని అన్నారు. ఎప్పటికప్పుడు సైబర్ మోసాల గురించి తెలుసుకొని, అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోవింద్రాలలో వినూత్న లాటరీ

**కామేపల్లి సెప్టెంబర్ 25 మహా:** మండల పరిధిలోని గోవింద్రాల గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరిం చుకొని యువత వినూత్న పద్ధతిలో లాటరీ నిర్వహిస్తున్నారు,టికెట్లకు కొనుగోలు ధర 200,, అందులో బహుమతులు మాత్రం విచిత్రంగా ఉన్నాయి మొదటి బహుమతి మేకపోతు, రెండో బహుమతి మిక్సీ, మూడో బహుమతి పట్టుచీర, నాలుగో బహుమతి రాయల్ స్టాక్ ఫుల్ బాటిల్, ఐదవ బహుమతి కాటన్ బీర్లు ఈ విధంగా ఉండడంతో అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు.




## మణుగూరులో స్వచ్ఛత ఈ సేవ

### మండల ప్రభుత్వ అధికారుల శ్రమదానం



**మణుగూరు, మహా:** మణుగూరు మండల కార్యాలయ ఆవరణలో గురువారం అధికారులు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. మణుగూరు తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపాల్టీ కమిషనర్ ప్రసాద్, డిటి రామారావు, సీనియర్ అసిస్టెంట్ కుంజ నరసింహారావు, ఆర్ఐ గోపి, ఐకేపీ, మెప్మా సిబ్బంది సమిష్టిగా శ్రమదానం చేశారు. కార్యాలయ పరిసరాలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల్లో శుభ్రతా అలవాట్లు అలవరచుకోవాలని, పరిశుభ్ర వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు



**కూసుమంచి, మహా:** పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు.. పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూసుమంచి నందు గురువారం క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా కూసుమంచి మండల పరిధిలోని 92 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సుమారుగా 29లక్షల 73,000 విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని ప్రతి పౌరుడు నిరంతరం ఆచరించాల్సిన బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. పరిశుభ్రతా కార్యక్రమాలు సమాజంలో నిత్యకృత్యంగా కొనసాగితేనే ఆరోగ్యవంతమైన శుభ్రమైన పచ్చదనంతో కూడిన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పౌరులకు పిలుపునిచ్చారు. భారత ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్రత్యేక శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలో గడ్డిని, పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రతను కాపాడే దిశగా అందరూ కలసికట్టుగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నుండి సమాజం వరకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి ఇంటి వద్దే చెత్తను వేరు వేరు డబ్బాలలో వేసి సక్రమంగా పారవేయాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయరాదన్నారు. మురుగు కాలువల్లో చెత్త పడితే నీటి ప్రవాహం ఆగిపోతుందని దాంతో దోమల పెరుగుదల పలు రకాల వ్యాధుల వ్యాప్తి జరుగుతుంది కాబట్టి ఈ విషయంపై ప్రతి పౌరుడూ జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతేనని సమాజం పరిశుభ్రంగా ఉండేలా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులతో పాటు విద్యార్థులు, యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్ తరాలకు పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన సమాజాన్ని అందించగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛతకు కట్టుబడి ప్రతిజ్ఞ చేసి, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ముందడుగు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏడి మైన్స్ దినేష్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఏడి రమేష్, మెప్మా పీడీ రాజేష్, జిల్లా ఉద్యోగులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘం రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు అక్టోబర్ 11, 12 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రం శ్రామిక భవన్లో జరుగుతాయని దీనికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ విజయ్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం రైటర్ బస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు మహిళల ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు రాజేశ్వరి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా అందే మంగ విజయ్ పాల్గొని ప్రసంగిస్తూ గత 50 సంవత్సరాలుగా మహిళా సంఘం మహిళల హక్కులపై అనేక పోరాటాలు నిర్వహించిందని మహిళా హక్కుల సాధించడంలో ప్రధాన పాత్ర పోషించిందని అన్నారు. విద్యార్థి యువజన సంఘాలతో ఐక్య కార్యాచరణ కమిటీ నిర్వహించి హైదరాబాదులో జరిగిన అందాల పోటీలకు వ్యతిరేకంగా పోరాడిందని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాగలక్ష్మి, సంధ్య, రాములమ్మ, కరుణ, రాధ, వెంకటమ్మ, సుప్రియపాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలి



**మణుగూరు, మహా:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్ల పనులను వారు పరిశీలించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా మండలి సభ్యులు మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాసిరకం పరికరాలు వాడుతున్నారని, దీనికి కొందరు అధికారులు కమీషన్ల కోసం ఆసక్తి చూపుతున్నారని ఆరోపించారు. సీసీ రోడ్ల పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, నాసిరకం పనులు జరిగిపోతున్నాయని విమర్శించారు. రాజీవ్ గాంధీ నగర్లో సమీకృత మార్కెట్ పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి నాయకులు కోరి శ్యామల, రెడ్డీబోయిన రేణుక, దేరంగుల సుజత, కన్నాపురం వసంత, డాకూరి సౌజన్య, కన్నాపురం శైలజ తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రత ముఖ్యం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ప్రతి ఊరు ప్రతి ఇంటి పరసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటేనే మంచి వాతావరణం ఏర్పడడంతో పాటు ఆరోగ్యం లభిస్తుందని పలువురు సింగరేణి అధికారులు పేర్కొన్నారు. గురువారం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమంలో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్ల నందు ఈ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగానే దేశమంతటా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" అనే నినాధంతో పరసరాలను పరిశుభ్ర పరచుకోవటానికి శ్రమదాన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మిపతి గౌడ్, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, జిఎం(సర్వే)రాఘవేంద్ర రావు, ఏసిఎంఓ ఎం.ఉషా, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్లు బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వరిపోలాలను పరిశీలించిన ఏఓ



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగును గమనించడం జరిగిందని కావున రైతులందరూ వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.కాండం తొలుచు పురుగు యొక్క తల్లి పురుగు పసుపు లేదా ముదురు గోధుమ రంగులో ఉండి ముందు రెక్కలపై నల్లటి మచ్చలు కలిగి ఉంటుందని తెలిపారు. వీటి పిల్ల పురుగులు పిలక దశలో కాండంలోనికి చచ్చుకొనిపోయి కణజాలాన్ని తినడం వల్ల మొవ్వులు ఎండిపోయి చనిపోతాయి. అంకురం నుండి పొట్ట దశలో ఈ పురుగు ఆశించినట్లయితే తెల్ల కంకులు ఏర్పడతాయి. ఈ పురుగు ఆశించిన మొవ్వులు పట్టుకోగానే తేలికగా వస్తాయి. పిలక దశలో ఒక చదరపు మీటర్ కి 10% మొవ్వులు చనిపోయినట్లయితే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. దీని నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50%%ంజూ% మందును ఎకరానికి 400 గ్రాములు చొప్పున లేదా క్లోరంట్రానిలిప్రోల్ 18.5%%ాజ% 60 మిల్లీలీటర్లు పిచికారి చేయడం ద్వారా ఈ పురుగు ఉధృతిని నివారించవచ్చని సూచించారు. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ పెంచాల్సిండే

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ పెంచాల్సిందేనని కేవలం రూ.500 పెంచి చేతులు దులుపుకోవడం సరికాదని కార్మికులను సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు అధిక శాతం లాభాల బోనస్ ఇవ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం ముందు భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా నాయకులు పేర్కొంటూ ఈ నిరసన కార్యక్రమంలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకుల పిలుపునిచ్చారు.



## ఎం.ఎస్.కె ఆధ్వర్యంలో శ్రమదానం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** బూర్గంపాడు మండలం కోయగూడెం పంచాయతీలో జరిగిన స్వచ్ఛత హీ సేవ-స్వచ్ఛోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఐటీసీ ఎం.ఎస్.కె ఆధ్వర్యంలో బుధవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. చెత్తతో నిండిన ప్రదేశాన్ని శ్రమదానం ద్వారా శుభ్రం చేసిన తర్వాత భవిష్యత్తులో మళ్లీ చెత్త వేయకుండా ఉండేందుకు పచ్చదనాన్ని ప్రోత్సహించేందుకు మొక్కలు నాటారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని శాశ్వత స్వచ్ఛతను కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు ఎమ్మార్వో కె.ఆర్.కె.వి ప్రసాద్, ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలలను ప్రచారం చేయాలి

**బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్**



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రచారం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పండిట్ దీనదయాళ్ జీవితం నేటి తరం కు ఆదర్శమని అన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ ని అన్ని స్థానాలలో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికులా పని చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, భువనాసి దుర్గారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, షేక్ షరుద్దీన్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిముట్ల పంపిణీ

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత..

### సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే పాయం..



**మణుగూరు/ఆళ్లపల్లి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు, అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పంపిణీ చేశారు. రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు రూ. 2.46 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2006లో ఉపాధి హామీ పథకాన్ని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టారని, ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి, గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈ పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో ఒక్కో కూలీకి రోజుకు 307 రూపాయలు లభిస్తాయని, 15 రోజుల్లో వేతనాలు ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. పనిస్థలాల్లో త్రాగునీరు, విశ్రాంతి కోసం టెంట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంటాయని ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్లను తక్కువ ధరలో అందించడం, రైతు బీమా, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ, రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల సహాయం వంటి పథకాలను ప్రస్తావించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇద్దరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని, లబ్ధిదారులు తక్షణమే నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ అనూష, ఎంపీడీవో డి.శ్రీను, ఎ.ఓ. అనిల్‌కుమార్, సిడిపిఓ తార, మెడికల్ ఆఫీసర్ సంఘమిత్ర, ఎపిఒ రఘునాథ్, ఆర్వీఎస్ విభాగానికి చెందిన డిఇఈ పద్మావతి, ఏఈ సతీష్, మిషన్ భగీరథ ఏఈ సాయికుమార్, మండల అధ్యక్షులు రామనరసయ్య, మాజీ ఎంఎంపి పెండకట్ల పాపారావు, నాయకులు పడీగ సమ్మయ్య, వాసం శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, మల్లోజు భరత్, గొగ్గల కాంత్, మండల ముఖ్యనేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



**నేలకొండపల్లి,మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం గౌరిదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు దంపతులు పూజలో పాల్గొన్నారు. కమిటి సభ్యులు వెన్నబోయిన కృష్ణారావు, నంబూరి రమేష్, వడ్డెబోయిన నాగబాబు, ముద్రబోయిన నాగబ్రహ్మం, కాళంగి అశోక్, గోగుల వెంకటేష్, కోసూరి ఉపేందర్. లింగం మహేష్. బోయిన కిరణ్, బోయిన “ నాగరాణి. కోసూరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కందాళ విస్తృత పర్యటన



**నేలకొండపల్లి, మహా:** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి గురువారం మండలం లో విస్తృతంగా పర్యటించారు. కోరట్లగూడెంలో గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మనోజ్, ప్రసాద్ ల కుటుంబాలను పరామర్శించారు. చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గువ్వలగూడెం లో ఇటీవల మృతి చెందిన గొగినేని పుల్లయ్య, నర్సయ్య ల కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ను పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. శాఖమూరి సతీష్, మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, కొండా కనకప్రసాద్, కోటారి ప్రసాద్, చావా వంశీ, మాదాసు ఆదాం .బచ్చలకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 మహా:** సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 62 మంది కి రూ.20 లక్షల 23 వేల 500 విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో అనేక మందికి సీఎంఆర్ఎఫ్ ని మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాఖమూరి రమేష్, నంబూరి రామారావు,గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్, కొమ్మినేని విజయబాబు, బాలాజీ, కోటేశ్వరరావు, జైరు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.





## స్వచ్ఛత ఈ సేవ - 2025, శ్రమదానం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బైరు మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ఇందిరా క్రాంతి పథకం సిబ్బందితో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీ లలో శ్రమదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని , అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యలయములు విధిగా శుభ్రతతో ఉంచుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి మండల ఎంపీఓ గణేష్ గాంధీ ఏపీఓ శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, కార్యదర్శి ప్రశాంత్ పంచాయతీ సిబ్బంది, ఐకెపి సీసీ లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
26-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు





# పెరికసింగారంలో 55 అడుగుల బతుకమ్మ

**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో గురువారం ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, విజయలక్ష్మి దంపతులు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 55అడుగుల బతుకమ్మను తయారు చేసి వేడుకలకు సిద్ధం చేశారు. రూ.1.20లక్షల ఖర్చుతో బతుకమ్మను తయారు చేశారు. ఈ బతుకమ్మను చూసేందుకు మండలం నుంచి భారీగా జనం తరలివస్తున్నారు. రాత్రి 7గంటలకు బతుకమ్మ వేడుకులకు ప్రారంభం కానున్నాయి.








# కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా పెంచాలి

**మణుగూరు, మహా:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాలలో 15 శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో గురువారం మణుగూరు జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, శ్రమను గుర్తించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏరియా జిఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణి లాభాలలో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కూడా దాగి ఉందని, గత ఏడాది ఐదు వేల రూపాయలు లాభాల వాటా కింద ఇచ్చినప్పటికీ, ఈసారి కేవలం 500 రూపాయలు పెంచి రూ.5,500లు మాత్రమే ప్రకటించడం కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.డి నాసర్ పాషా, ఐఎఫ్టియు మణుగూరు ఏరియా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, కార్మికులు వెంకటేశ్వర్లు, ప్రదీప్, నివాస్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ కార్మికుల బంగారు భవిష్యత్తుకు టిబిజికెయస్ కృషి




**మణుగూరు, మహా :** సింగరేణి వ్యాప్తంగా భూగర్భ, ఉపరితల విభాగాల్లో పనిచేస్తున్న 1258 మంది యువ బదిలీ కార్మికులను జనరల్ అసిస్టెంట్లుగా పరిగణిస్తూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయమని మణుగూరు ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో భాగంగా మణుగూరు ఏరియాకు చెందిన కొండాపురం భూగర్భ గనిలో పనిచేస్తున్న 19 మంది యువకార్మికులకు పదోన్నతులు లభించాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల లాభాల వాటా ప్రకటన, ముందస్తు దసరా అడ్వాన్స్, అలాగే బదిలీ కార్మికులకు జనరల్ అసిస్టెంట్ పదోన్నతుల నిర్ణయం, ఇవన్నీ టిబిజికెయస్ ఒత్తిడి, ప్రతిపాదనల ఫలితమేనని చెప్పారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ సారథ్యంలో, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ నేతృత్వంలో హైదరాబాదులో సింగరేణి భవన్ ఎదుట జరిగిన భారీ ధర్నా అనంతరం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కు వినతిపత్రం ఇవ్వగా, యాజమాన్యం ఒక్కొక్కటిగా శ్రామికులకు మేలు చేసే ప్రకటనలు విడుదల చేసిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెయస్ నాయకులు బంగారి పవన్ కుమార్, సెంట్రల్ కమిటీ సభ్యులు మునిగేల నాగేశ్వరరావు, మస్తాన్, రామాచారి, రాజ్ కుమార్, ముకేశ్ కుమార్, సుద్దాల సంపత్, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పరిధిలోని ఉన్న హాస్టల్ వర్కర్ల జీతాలు చెల్లించాలి



**టేకులపల్లి - మహా :** పాఠశాలలు, గిరిజన సంక్షేమ హాస్టల్స్, పోస్టుమెట్రిక్ హాస్టల్స్, మోడల్ స్కూల్ పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్, ఔట్సోర్సింగ్ వర్కర్స్, కాంట్రాక్ట్ వర్కర్స్ సెప్టెంబర్ 12 నుంచి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవదిక సమ్మె చేపట్టారు. ఈ నిరవధిక సమ్మె చేపట్టి 13 రోజు చేరుకుంది. వర్కర్స్ వారి డిమాండ్ల కోసం సమ్మె చేయడం వల్ల హాస్టల్ విద్యార్థులు చదువు కొనసాగించలేక ఇంటికి పరిమితం కావలసిన పరిస్థితి నెలకొంది. కార్మికుల సమ్మె వల్ల హాస్టల్ నిర్వహణ ఆగిపోవడంతో విద్యార్థులకు భోజనం అందక పస్తులు ఉండవలసిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు ఇంటి బాట పట్టారు. డైలీ వేజ్ వర్కర్స్ కు 6 నెలల నుండి, ఔట్సోర్సింగ్ వర్కర్కు 10 నెలల నుండి జీతాలు చెల్లించలేదు. కారణంగా ఐటీడీఏ పరిధిలోని హాస్టల్లో పనిచేసే ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, డైలీ వేజ్ వర్కర్లు సమ్మెబాట పట్టారు.



# సింగరేణిలో బతుకమ్మ ఆటపాట

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్ లలో పని చేసే మహిళా ఉద్యోగులు పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కే.విజయలక్ష్మి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు అందరూ బతుకమ్మ పండగను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో కే.విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం(ఏఐటియూసి)హెడ్ ఆఫీస్ పిట్ సెక్రటరీ ఎం.శ్యామ్ కిరణ్, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబరరావు, సిఎంఓఏఐ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.కేశవరావుతో పాటు కే.జానకి సాయిబాబు, జి.నాగ బిందు, సింగరేణి వుమెన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.సంధ్యా రాణి, ఏజిఎం(ఎఫ్ అండ్ ఏ)పి.సుమలత, డిజిఎం( పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.





# బాధితులకు చిత్తశుద్ధితో న్యాయం చేయాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరిగే విధంగా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. గురువారం ఆయన అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాము లను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. గ్రేవ్ కేసుల్లో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా భాధ్యతగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికా రులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ కాబట్టి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పాడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజురెడ్డి, ఎస్సైలు రాజు, అఖిల, దమ్మపెట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి మణుగూరులో స్వచ్ఛోత్సవ్

**మణుగూరు, మహా:** స్వచ్ఛ భారత్ మిషన్-2025 లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో స్వచ్ఛోత్సవ్ - స్వచ్ఛత హి సేవా కింద ఒక రోజు%-%ఒక గంట%-%ఒక తోడు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఏరియాలోని ఏజెంట్ ఆఫీస్, పీకేఓసి ప్రాంగణంలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొని ఆఫీస్ పరిసరాల్లో చెత్త, చేదారం తొలగించి పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం మాట్లాడుతూ.. స్వచ్ఛత ప్రతి ఒక్కరి కర్తవ్యం. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి తోడ్పడుతుందని. చిన్న శ్రామదానం పెద్ద మార్పుకు దారి తీస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ సాధనలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం బి



శ్రీనివాస్ చారి, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పీకేఓసి వీరభద్ర రావు, సేఫ్టీ ఆఫీసర్ వెంకట రామారావు, డీజీఎం సివిల్ శివప్రసాద్, హెచ్వోడి క్వాలిటీ నాగ రమేష్, ప్రాజెక్ట్ మేనేజర్ సౌరబ్ సుమన్, సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, డివైఎస్ఈ (సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# యూరియా ఎరువులు కొరత అగ్రహించిన రైతులు

**బూర్గంపాడు మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో యూరియా ఎరువుల కొరత రైతుల సహనాన్ని పరీక్షించింది. ముఖ్యంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ రైతులు యూరియా అందక తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు కీలకమైన ఈ సమయంలో యూరియా లేకపోవడంతో, ఆగ్రహించిన రైతులు ఏకంగా ఎరువుల లారీని అడ్డుకున్నారు. యూరియా కొరత కారణంగా, రైతులు బూర్గంపాడు సహకార సంఘం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేకపోయింది. తమ పంటలు దెబ్బతింటాయని ఆందోళన చెందిన రైతులు, చివరికి తమ నిరసనను వినూత్నంగా తెలియజేశారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం ప్రాంతంలో ఎరువులను తరలిస్తున్న ఓ లారీని ఆపి, లారీని అక్కడే బంధించారు. యూరియా అందే వరకు లారీని కదలనిచ్చేది లేదని భీష్మించారు. సీఈవో హామీతో శాంతించిన రైతులురైతుల ఆందోళన తీవ్రమవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న బూర్గంపాడు సహకార సంఘం సీఈవో రైతుల సమస్యను సానుభూతితో ఆలకించారు. యూరియా కొరత నిజమేనని అంగీకరించి, తక్షణమే యూరియా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే, ఏ ఒక్కరికీ కొరత లేకుండా చూస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి రైతుకూ యూరియా అందేలా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. సీఈవో ఇచ్చిన లిఖితపూర్వక హామీ మరియు భరోసాతో రైతులు శాంతించారు.

# భట్టి అభివృద్ధికి చిహ్నం చిలుకూరు

## పది ఏళ్లలో జరగని అభివృద్ధి పది నెలల్లో చేసి చూపించిన భట్టి విక్రమార్క



**మధిర మహా:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాల్లో పేదలకు అందని దాక్షగా ఉన్న సొంతింటి కల నెరవేచాలని సంకల్పంతో, ఎన్నికల హామీలో భాగంగా చేసిన వాగ్దానం మేరకు సర్వే నిర్వహించడం జరిగింది. ఇట్టి సర్వేలో %L1, L2, L%3 అని మూడు భాగాలుగా లబ్ధిదారుల జాబితాను తయారు చేశారు. ఇందులో భాగంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక, విద్యుత్ మరియు ప్రణాళికా శాఖ మాత్యులు మాన్యశ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేయటం జరిగింది. పైలట్ గ్రామంగా ఎంపిక కావడం వల్ల చిలుకూరు చిలుకూరులోని ప్రజలకు చేకూరిన లబ్ధి. ఏకకాలంలో 762 రైతులకు 1640 ఎకరాలకు రూ: 1,00,34198 లను వారి ఖాతాలకు జమ చేయటం జరిగింది. గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేద ప్రజల కలగానే మిగిలిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రజా పాలన ప్రభుత్వం హయాంలో బీజం పడింది. అందులో భాగంగానే అధికారులు విభజించిన L1 జాబితాలోని 37 మందికి ఏకకాలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పత్రాలను అందజేయడంతో పాటు అట్టేంటి నిర్మాణాలు తుది దశకు చేరుకొని ప్రతి లబ్ధిదారుని ఖాతాలో 4 లక్షల నగదును కూడా జమ చేయడం జరిగింది. 10 సంవత్సరాల నుంచి అనేకమంది పేదలకు అందని ద్రాక్షగా ఉన్న రేషన్ కార్డు జారీ కార్యక్రమం షురూ చేసింది. ఈ పైలట్ గ్రామంలోనే. అర్హత కలిగిన 69 మందికి ఏకకాలంలో రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఘనత ప్రజా పాలన ప్రభుత్వానికి దక్కుతుంది. వ్యవసాయ కూలీలకు భరోసా కల్పించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా 47 మంది లబ్ధిదారులకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున, మొదటి విడతగా 6000 రూపాయలను జమ చేసింది కూడా ఈ పైలెట్ గ్రామపంచాయతీలోనే. వీటితో పాటు మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ప్రజాపాలనలో చిలుకూరు గ్రామానికి 4 కోట్ల రూపాయల నిధులతో బిటి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. అనేక ఏళు ్లగా ఇద్దరు ముగ్గురుతో నడుస్తున్న పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు అవసరమైన ఉపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయడంతో పాటు, భర్తీ చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారా యణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నిడమా నూరు వంశీకృష్ణ, బండారు ఏడుకొండలు, రావిరాల ఝాన్సీ, మల్లా శీను, కుక్కమల్ల వరలక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు

**కూసుమంచి, సెప్టెంబర్ 25,మహా:** ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి మండలం మంగలి తండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంగలి తండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, ఈరోజు అదనంగా మరో 15 లక్షలు



రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. కోటి 63 లక్షల రూపాయలతో మంగళి తండా నుంచి దుబ్బ తండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

# కుటుంబ సమేతంగా దైవ దర్శనం చేసుకున్న ఎస్సై రవి



**జూలూరుపాడు, సెప్టెంబర్ 25, (మహా):** తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఎస్సై బాదావత్ రవి మండల పరిధి కాకర్ల పాలగుట్టపై వెలసియున్న శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామినీ కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎస్సై కుటుంబాన్ని ఆశీర్వదించారు. అనంతరం ఆలయ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు ఎస్సై రవి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చావా వెంకటరామారావు, వందనపు సత్యనారాయణ, అల్లడి లింగారావు మెంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**జూలూరుపాడు, సెప్టెంబర్ 25, (మహా):** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం ఆవరణంలో ఆ పార్టీ నాయకులు గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, నిమ్మటూరి రామారావు, గుగ్లోత్ రాంబాబు, సిరుపరపు గోపాలరావు, వందనపు సుబ్బు, కిరణ్ సొసైటీ కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే చోరీకి యత్నం

- ఇంట్లోకి గోడ దూకేందుకు ప్రయత్నం
- స్థానికులు గమనించి వెంబడించిన వైనం
- పరుగులు తీసిన గుర్తు తెలియని ఇరువురు యువకులు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 మహా :** మండల కేంద్రంలో పట్టపగలే చోరీకి యత్నించారు. గోడ దూకేందుకు ప్రయత్నించగా... స్థానికులు గమనించి పట్టుకునేందుకు ప్రయత్నించారు...కానీ పరుగులు తీశారు...వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన ఓ ఇంటి లో పట్టపగలే చోరీ కి ఇరువురు వ్యక్తులు ప్రయత్నించారు. అది కూడ ప్రధాన సెంటర్ కు కూత వేటు దూరంలోనే జనసంచారమైన ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో కి చోరబడేందుకు గోడ దూకుతున్నారు. ఇది గమనించిన ఇంట్లో ఉన్న వారు.. అరుపులు, కేకలు వేయటంతో స్థానికులు గమనించి సదరు దొంగలను పట్టుకునేం దుకు ప్రయత్నించారు. కానీ అక్కడ నుంచి పారిపోయారు. పారిపోతుండగా... ప్రధాన సెంటర్ లో రాజేశ్వరపురం కు చెందిన ఓ యువకుడు వద్ద అత్యవసరం అని ఫోన్ తీసుకుని.....మాట్లాడి...పారిపోయారు. ఈ విషయం ను స్థానిక పోలీసులు పసిగట్టి ఫోన్ ఇచ్చిన యువకుడు ను అదుపులోకి తీసుకుని విచారించారు. వివరాలు సేకరించి ఆరా తీస్తున్నట్లు తెలిసింది. అయితే పట్టపగలే చోరీకి యత్నించారంటే రెక్కి నిర్వహించి చోరీకి యత్నించారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మహా పత్రిక
ANN తెలుగు

# రికార్డు బతుకమ్మ

## పెరికసింగారంలో 55అడుగుల భారీ బతుకమ్మ

- బతుకమ్మను తయారుచేసిన మాజీ ఎంపీపీ దంపతులు
- 50 ఏళ్లుగా ఒక్కొక్క అడుగు పెంచుతున్న భక్తులు
- రాష్ట్రంలోనే అతిపెద్దదిగా రికార్డు.. ఆరు క్వింటాల పూలతో బతకమ్మ తయారి
- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మహిళలతో కలిసి ఉత్సాహంగా కోలాటం





**కూసుమంచి, మహా:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి నిదర్శనమైన బతకమ్మ వేడుకలు కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో గురువారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతిఏటా ఆనవాయితీ ప్రకారం బతుకమ్మ వేడుకలు నిర్వహించే ఈ గ్రామంలో గురువారం కూడా అట్ల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ జూకురి గోపాలరావు– విజయలక్ష్మి దంపతులు 55 అడుగుల బతుకమ్మను తయారుచేసి వేడుకలకు సిద్ధం చేశారు. గ్రామంలోని మహిళలు పదుల సంఖ్యలో బతుకమ్మలు తయారు చేసుకుని గ్రామ సెంటర్లో సిద్ధంగా ఉంచారు. మహిళలు తీరొక పూలతో అందగాపేర్చిన బతుకమ్మలను సెంటర్లో ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా కోలాటం, చప్పట్లతో నృత్యాలు చేశారు. గ్రామానికి చెందిన జూకూరి గోపాలరావు– విజయలక్ష్మి దంపతులు ప్రతి సంవత్సరం 9 రకాల పూలతో ఒక్కొక్క అడుగు పెంచుతూ పెద్ద బతుకమ్మను పేరుస్తున్నారు. 50 ఏళ్ల క్రితం తొలిసారి మూడు అడుగుల ఎత్తులో బతుకమ్మను పేర్చిన ఆ దంపతులు, అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఒక్కొక్క అడుగు పెంచుతూ వస్తున్నారు. గతేడాది 54అడుగులు తయారు చేసిన దంపతులు ఈసారి 55 అడుగులు భారీ ఎత్తున బతుకమ్మను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఆరు క్వింటాల పూలను సేకరించి బతుకమ్మను తయారు చేసినట్లు గోపాలరావు తెలిపారు. గునుగు, టేకు, తంగేడు, తామర, అల్లిపూలు, బంతి, సీత జడ, చామంతి అన్ని రకాల రంగు రంగు పూలను శిఖరంగా పేర్చి ఆపైన గౌబ్బెమ్మను ఉంచి మహిళలంతా కలిసి ఆనందంగా ఈ బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. రాత్రి 7 గంటలకు వేడుకలు ప్రారంభం కాక ఈ వేడుకలకు మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా పూజలు చేశారు. బతుకమ్మ పాటలతో సందడి చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ విగ్రహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జూకూరు గోపాలరావు,మాజీ ఎంపీటీసీ మోదుగు వీరభద్రం దంపతులు పూజలు చేశారు. ఆ తరువాత 55 అడుగుల బతుకమ్మ వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా పూజలు చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కోలాటం అడారు.



### మహిళలందరికి శుభాకాంక్షలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెరిక సింగారం గ్రామ మహిళలకు, ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుభిక్షంగా, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ సంవత్సరం చక్కటి వర్షాలు వస్తున్నాయని, మంచిగా పంటలు పండి ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. 55 అడుగుల బతుకమ్మను తయారుచేసిన జూకూరు గోపాలరావు దంపతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే బతుకమ్మ వేడుకలు పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

### నిమజ్జనం చేసిన మహిళలు..

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలందరూ గౌరమ్మను గంగమ్మ గుడికి సాగనంపారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ర్యాలీతో అతిపెద్ద బతుకమ్మను సాగర్ కెనాల్ కి ర్యాలీగా తీసుకొని వెళ్లి, బతుకమ్మ.. పోయిరావమ్మా.. మమ్మల్ని చల్లంగా చూడమంటూ పాటలు పాడుతూ మహిళలు నిమజ్జనం చేశారు.



# రూ. 525.36 కోట్లతో మున్నేరుకు రిటైనింగ్ నిర్మాణం

**పనుల ప్రగతిని రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**





**ఖమ్మం,మహా:** ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంకై రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపు కి గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటున్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యూమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మద్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగు కు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ. 525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల Retaining wall నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రిటైనింగ్ వాల్ తో పాటు, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ NIT నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. Retaining wall పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలం లో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీటైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

## గంజాయి తాగేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్



**కూసుమంచి, మహా:** గంజాయి సేవించేందుకు ప్రయత్నం చేస్తున్న ఇద్దరు యువకులను కూసుమంచి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన కూసుమంచిలో గురువారం చోటు చేసుకుంది. కూసుమంచిలో ఉదయం కూసుమంచి ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తుండగా, హైవే పక్కన యూపీ డాబా దగ్గరలో ఖాళీ స్థలంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో పోలీసులు మాట్లాడే ప్రయత్నం చేయగా పారిపోతుండగా పోలీసులు పట్టుకుని విచారించగా వాల్యతండా కు చెందిన ఆటో డ్రైవర్ భానోత్ అరవింద్, వడిత్య నవీన్ లు ప్రభుత్వం నిషేదించిన గంజాయితో త్రాగటానికి ప్రయత్నించినట్లు అంగీకరించారు. వారి వద్ద నుంచి 30 గ్రాముల గంజాయిని, రెండు సెల్ ఫోన్ లును స్వాదిన పర్చుకొని అట్టి వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## ప్రియదర్శినిలో రక్తదాన శిబిరం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం కళాశాల జాతీయ సేవా సమితి, రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జమ్ములమూడి అబ్రహం మాట్లాడారు. రక్తదానం చేయడం యువత సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. క్లబ్ అధ్యక్షులు జక్కుల రవి కుమార్ మాట్లాడుతూ అన్నిదానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. క్లబ్ కార్యదర్శి, కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ నయీం పాషా మాట్లాడుతూరక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. 38 యూనిట్లు విద్యార్థులు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సమితి కన్వీనర్ రాయల వివేక్, బ్లడ్ బ్యాంకు ఇన్చార్జీ డాక్టర్ లావణ్య, పీడీ కాశీమళ్ల రమేష్, క్లబ్ సభ్యులు నాగరాజశేకర్, ప్రసన్న కుమార్, సత్యనారాయణ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ఘనంగా అట్లా బతుకమ్మ వేడుకలు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో ఐదవ రోజు గురువారం అట్ల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మోకులగుంజ బజార్ లో, బక్కయ్య సెంటర్, కొత్త బజార్, మాల బజార్ లో మహిళలు బతుకమ్మలు పేర్చి చప్పట్లు, కోలాటమాడుతూ సందడి చేశారు. మహిళలు, చిన్నారులు చప్పట్లతో ఆడిపాడారు. అనంతరం జీళ్ళచెరువు ఊర చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ప్రసాదాలను పంపిణి చేశారు.

## రావినూతలలో అట్లా బతుకమ్మ వేడుకలు



**బోనకల్ మహా:** బోనకల్ మండలంలోని రావినూతల గ్రామంలో ఐదవ రోజు గురువారం అట్ల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శివాలయం దగ్గర మహిళలు బతుకమ్మలు పేర్చి చప్పట్లు, కోలాటమాడుతూ సందడి చేశారు. మహిళలు, చిన్నారులు ఆడిపాడారు. అనంతరం రావినూతల ఉర చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ప్రసాదాలను పంపిణి చేశారు.